మీ వార్త మాకు పంపండి: 92949 92992

07.07.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల

సంపుటి 01 | సంచిక 81

TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

కాంప్లిమెంటరీ కాపీ www.telanganacapitalnews.com

పేజీలు 04






# తెలంగాణ క్యాపిటల్ కథనంపై కలెక్టర్ సీరియస్

- విచారణ చేపట్టాలని డీపీఓకు ఆదేశం
- హద్దురాళ్లను తొలగించిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు
- తిరిగి కంచె ఏర్పాటు చేసిన అధికారులు

**తెలంగాణ కాపిటల్ న్యూస్, రామడుగు:** రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలోని రాధమ్మ కాలనీలో గల "పల్లె ప్రకృతి వనం కు రక్షణ ఏది....?" అనే కథనంపై అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సీరియస్ అయ్యారు.వెంటనే విచారణ చేపట్టాలని డీపీవోను ఆదేశించగా గ్రామ కార్యదర్శి పాషా హద్దురాళ్ళను తొలగించిన వ్యక్తిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.అలాగే ఈ భూమికి సంబంధించిన గ్రామపంచాయతీ కి 1.08 ఎకరాకు సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఎవరి వద్ద ఉన్నదని గతంలో కూడా గ్రామ ప్రజలు చర్చించుకున్నారు. మరి ఇట్టి డాక్యుమెంట్ విషయంలో మండల ఎంపిఓను రాజశేఖర్ రెడ్డిని ప్రశ్నించగా ఒరిజినల్ డాక్యుమెంట్ అనేది లేదు అని కుండబద్దలు కొట్టారు. జి పి లో కేవలం డాక్యుమెంట్ సంబంధించిన జిరాక్స్ కాపీలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే డాక్యుమెంట్ విషయంలో అప్పటి నుండి ఇప్పటివరకు ఉన్న సర్పంచులకు నోటీసులు పై అధికారుల ఆదేశంతో ఇస్తామని కూడా అన్నారు. డిపిఓ ఆదేశాలతో పల్లె ప్రకృతి వనానికి సంబంధించిన హద్దురాలను యధావిధిగా ఏర్పాటు చేశారు.ఇది ఇలా ఉండగా ఇప్పుడు ప్రభుత్వం అధికారుల పాలన విధించిన వెంటనే భూమి విషయం బయటకు రావడం,హద్దు రాళ్లను తొలగించడం వెనుక ఎవరి హస్తం ఉన్నదో అని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా గ్రామంలో లేఅవుట్ తీసిన రాధమ్మ కాలనీ పరిస్థితి ఇలా ఉంటే ఇంకా చాలా వెంచర్లు గ్రామంలో ఏర్పడ్డాయని వాటికి లేఅవుట్లు తీయకుండా గ్రామ పంచాయతీకి వచ్చే ప్రజాధనాన్ని అధికారులు సైతం వెంచర్ యజమానులతో చేతులు కలిపి ప్రజాధనాన్ని పక్కదారి పట్టిస్తున్నారని గుసగుసలాడుతున్నారు. ఏదేమి గాని పల్లె ప్రకృతి వనంపై తెలంగాణ క్యాపిటల్ న్యూస్ కథనం అధికారులను కదిలించడంలో ముందున్నదని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## వనమహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రుద్రంగి:** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఆవరణలో తెలంగాణ ప్రభుత్వం, అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని మొక్కలను నాటారు. అటవి శాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల తస్మాత్ జాగ్రత్త

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ సిరిసిల్ల:** జిల్లా ప్రజలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉంటూ సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుంటూ వారి ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ సైబర్ నేరాలకు చెక్ పెట్టాలని ,సైబర్ నేరాలకు గురైన వారు వెంటనే ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా దగ్గరిలో ఉన్న పోలీస్ స్టేషన్ సంప్రదించి పిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మన బలహీనతనే సైబర్ నేరగాళ్ల బలం అని తక్కువ సమయంలో డబ్బులు సంపాదన, వ్యక్తి గత విషయాలు పంచుకోవడం, మన ప్రమేయం లేకుండా వచ్చే ఓటిపి షేర్ చేయడం, ఆన్లైన్లో ఉద్యోగాల కోసం వెతకడం,ఆన్లైన్ కస్టమర్ కేర్ నంబర్స్ వెతకడం,మొబైల్ ఫోన్కి వచ్చే అనుమానిత లింక్స్ పెరితో ఎరవేసి క్లిక్ చేయగానే మన అకౌంట్లో ఉన్న డబ్బుకు ఊడ్చేస్తారని,ఇలాంటి సైబర్ మోసాలు ఎక్కవగా జరుగుతున్నయని, ఇట్టి సైబర్ మోసాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ మోసగాల్లో చేతిలో మోసపోయిన బాధి తుల కోసం జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్లో సైబర్ వారియర్స్ని నియ మించడం జరిగిందని సైబర్ నేరాలకు గురైనవారు నేరుగా మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో లేదా ట్రోల్ ఫ్రీ నంబర్ 1930కి కాల్ చేయలని తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణా కేసులో ఇద్దరికి రిమాండ్

### గంబీరావుపేట ఎస్సై బి.రామ్మోహన్



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గంభీరావుపేట:** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు గంభీరావుపేట ఎస్సై బి రామ్మోహన్ తెలిపారు.తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డిపేట మండలం బండ లింగంపల్లి, నారాయణపూర్ గ్రామాలకు చెందిన అల్లేపు వంశీ , బోదాసు అరవింద్ జూన్ నెల 28వ తేదీ రోజున – ఉదయం 11 గంటలకు రాగట్లపల్లి మానేరు వాగు నుండి గంభీరావుపేట మండలంకు ఎలాంటి అనుమతి లేకుండా దొంగతనంగా ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా వీరిని ఇసుకతో యుక్తగా పట్టుకొని కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని తెలిపారు . నేర విచారణ లో భాగంగా నిన్నటి రోజున బోదాస్ అరవింద్, వంశీని లను రిమాండ్ చేసి, కరీంనగర్ జైలుకు తరలించామని ఎస్ఐ రామ్మోహన్ ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.





## శాకాంబరీ ఉత్సవాలు ప్రారంభం

కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో ఆషాడ శాకాంబరీ ఉత్సవాలు ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో శనివారం వైభవంగా ప్రారంభమైనాయి. ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ అమ్మవారికి విశేష హారతులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని పుదీనా మాలలతో అలంకరించారు. భక్తులు పూజల్లో పాల్గొని అమ్మవారికి ఓడిబియ్యం, చీరెసారెలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి సన్నిధిలో శ్రీవెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ సభ్యుల కోలాట నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. భక్తులకు అన్నప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మన్, కమిటి బాధ్యులు, భక్తులు పాల్గోన్నారు.



## తెలంగాణలో టీడీపీ పుంజుకుంటుంది

### మోతె రాజిరెడ్డి టీఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** రానున్న రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని,ప్రత్యక్ష రాజకీయాల్లో ముఖ్యపాత్ర పోషిస్తామని మోతె రాజిరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా సిరిసిల్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ ఆదివారం రోజున హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో నిర్వహించే సభకి నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన తర్వాత మొదటిసారి హాజరవుతున్న నారా చంద్రబాబు నాయుడు గారి సమావేశానికి రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆరే మల్లేశం,తుమ్మనపెల్లి సత్యం,బైరగొని ప్రవీణ్ గౌడ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సంపాదిత సెలవులు మంజూరు చేయాలి

### డీఈఓకు టిటియు నాయకుల వినతిపత్రం



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** వేసవిలో సాధారణ ఎన్నికల విధుల్లో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి సంపాదిత సెలవులు మంజూరు చేసేలా ప్రొసీడింగ్స్ ఇవ్వాలని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాశాఖాధికారి ఎ రమేష్ కుమార్ కు తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొండికొప్పుల రవి, ప్రధాన కార్యదర్శి తడుకల సురేష్ వినతిపత్రం అందించారు.



## బెజ్జంకిలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వేడుకలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక నేత శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను బెజ్జంకి మండల బిజెపి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి బెజ్జంకి మండల బిజెపి అధ్యక్షుడు కొలిపాక రాజు, ఇతర నేతలు పలువులు పూలమాలలు వేసి నివాళులను అర్పించినారు. ఈ సందర్భంగా కొలిపాక రాజు మాట్లాడుతూ ఆయన జీవితం దేశ ప్రజలకు స్ఫూర్తి దాయకమని ఆయన ఆలోచన విధానాలు ముందు చూపుకు నిదర్శనం గా ఉన్నాయని తెలిపారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతిని దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ నిర్వహిస్తుందని తెలియజేశారు. పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్ విషయంలో అలనాడే మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ నిర్ణయాలను తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తో పాటు కలిసి పనిచేసిన నేతయని కొనియాడారు. భారతదేశం మొత్తం ఒకే జెండా ఉండాలని ఆయన విధానమని తెలిపారు . ఈ అంశాలపై విభేదించి శ్యాం ప్రసాద్ ముఖర్జీ కాంగ్రెస్ ను వీడి భారతీయ జనసంఘ్ ను ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బోయినపల్లి అనిల్ రావు, ముష్కె మహేందర్, కొత్తపేట రామచంద్రం, గైనీ రాజు , వడ్లూరి శ్రీనివాస్, సంగ రవి, వడ్లూరి సాయిలు, తూముల రమేష్ యాదవ్, గంప రవికుమార్, సాన వేణు, గంగుల ఎల్లం, బాబు చీపిరిశెట్టి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నకు తలనీలాల సమర్పణ



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ కుమార్ భారీ మెజారిటీతో గెలుపొంది కేంద్ర మంత్రి కావాలని ఆకాంక్షిస్తూ బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ కొండగట్టు అంజన్న స్వామి వద్ద గతంలో మొక్కుకున్నారు. ఎన్నికల్లో బండి సంజయ్ కుమార్ భారీ మెజారిటీతో గెలుపొంది, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో, శనివారం రోజున సొల్లు అజయ్ వర్మ కొండగట్టు అంజన్న స్వామి దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవటం జరిగింది. ఈ సందర్భంగా సొల్లు అజయ్ వర్మ తలనిలాలు సమర్పించి, ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆయనతో పాటుగా బోయిని హరీష్, మద్దూరి మహేష్, దేవరాజు శేఖర్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమ బోధన విద్యా బోధన సవ్యంగా సాగుతుందని, ఇది గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వరంగా మారిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒంటెల సంపత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయన బెజ్జంకి మండలం దేవక్కపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కులను పెన్నులను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్ల మాధ్యమ విద్య బోధనను గ్రామీణ ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని తమ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధను కనపరుస్తుందని ఆయన తెలియజేశారు. మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని ఆయన తెలిపారు.



# కొత్త న్యాయచట్టాలపై చర్చగోష్టి

- కొత్త చట్టాలపై అవగాహన ఉండాలి
- ఫిలిం భవన్ లో చర్చావేదిక



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** కరీంనగర్ లోని ఫిలిం భవన్‌లో కొత్త న్యాయచట్టాలపై చర్చ గోష్టి ప్రజామిత్ర డెమోక్రటిక్ ఫ్రంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ చర్చల్లో మాజీ ఎంపీ, సీనియర్ న్యాయవాది బి.వినోద్ కుమార్, ప్రజామిత్ర వ్యవ స్థాపక అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఇండియన్ పీనల్ కోడ్, ఇండియన్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్టులు మేజర్ క్రిమినల్ చట్టాలు అమల్లో ఉనాన్యన్నారు. భారత దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా అమలవుతున్నాయన్నారు. ఇవి బ్రిటీష్ పాలనలో అమల్లోకి తెచ్చారని అన్నారు. బ్రిటీష్ చట్టాలను మారుస్తున్నామని మోడీ సర్కారు గర్వంగా చెప్పుకుంది. కానీ ఆ చట్టాల్లోని ఎంత శాతం మార్పు చేసారో మోడీ సర్కారు చెప్పాల న్నారు. చాలా సెక్షన్లలో ఫుల్ స్టాప్, కామా కూడా మార్చలేదన్నారు. కొత్త సీసాలో పాత సారాలాగా ఈ చట్టాల పేర్లు మార్చారని అన్నారు. తను అడ్వకేట్ ప్రాక్టీసు వదిలేసి 20 ఏళ్ళైంది. ఉద్యమం, రాజకీయాల వల్ల పక్కన పెట్టానన్నారు. .అయినా.. నేను ఇప్పటికీ చట్టాలు, మార్పులు చదువుతూనే ఉంటానన్నారు. మార్చిన చట్టాల పేర్లు హిందీలో పెట్టారు. ఇది రాజ్యాంగ వ్యతిరేకం. ఆర్టికల్ 348 రాజ్యంగం ప్రకారం భారత పార్లమెంట్ ఏ చట్టాలు చేసినా ఇంగ్లీష్ లో తప్పనిసరిగా ఉండాలని ఉంది. ఇండియా దట్ ఈజ్ భారత్ షల్ బీ ఏ యూనియన్ ఆఫ్ స్టేట్ అని రాజ్యాంగంలోనే ఉందన్నారు. ఇండియా అన్నా భారత్ అన్నా ఒకటే కేరళ, తమిళనాడులో ఇప్పటికే ఈ చట్టాలపై కేసు వేసారు. పేర్లు మార్చడం ద్వారా స్పిరిట్ ఆఫ్ ది యాక్ట్ ను ఉల్లంఘించారన్నారు. ఇండియన్ పీనల్ కోడ్ అంటే భారతీయ శిక్షా స్మృతి అని ఎప్పటి నుంచే చెప్పుకుంటున్నాం. కానీ ఇప్పుడు భారతీయ న్యాయ సంహిత అని మార్చారు. ఇది ఏం అర్థాన్నిస్తుందని ప్రశ్నించారు. ఏ నేరానికి ఏ శిక్ష వేయాలని చెప్పేది శిక్షాస్మృతి. కానీ మీరు హిందిలో పెట్టిన ఆ పదజాలమే సరిగ్గా లేదన్నారు. రిట్కెడ్ జిల్లా జడ్జి నిమ్మ నారాయణ మాట్లాడుతూ 30 వరకు నమోద్కెన కేసులన్నీ పాత చట్టాల ప్రకారమే కోర్టులో నడుస్తాయి. జుల్కె 1 నుంచి నమోద్కెన కేసులు కొత్త చట్టాల వరకు నడుస్తాయి. ఇది కన్ఫ్యూజ్ అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. కొత్త చట్టాల్లో కొన్ని క్రూరమైన నిబంధనలు తెచ్చారు. 160 ఏళ్లలో ఈ చట్టాలు ఎన్నోసార్లు మార్పు చెందాయి. వీళ్లే కొత్తగా మార్చినట్లు గొప్పగా చెప్పుకుంటున్నారు. ఇప్పటికైనా కొత్త చట్టాల అమలు ఆపాలి. ఈ చట్టాల విషయంలో కేంద్ర దిగిరాక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మన్‌రావు, మాజీ మేయర్ రవీందర్ సింగ్ తదితరులు వక్తలు పాల్గొన్నారు.




## రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో బంజారాలకు చోటు కల్పించాలి

**బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు గుగులోత్ సురేష్ నాయక్**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** తెలంగాణ మంత్రి వర్గంలో బంజారాలకు స్థానం కల్పించాలని బంజారా సంఘము జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. సిరిసిల్ల జిల్లా ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో సురేష్ నాయక్ మాట్లాడుతు బంజారాల ఐక్యతలో భాగంగా సిరిసిల్ల జిల్లా బంజారా సోదరులు, జిల్లా వ్యాప్తంగా ఒకేరోజు సీత్లా భవాని వేడుకలు నిర్వహిస్తూ బంజారాల ఐక్యతను చాటుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం కూడా ఈనెల 9 వ తేదీన మంగళవారం రోజు అందరు కలిసి నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ప్రస్తుత కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి రావడానికి బంజారాల మద్దతు సంపూర్ణంగా ప్రకటించారని, కానీ మంత్రివర్గంలో చోటు కల్పించకపోవడం బాధాకరమైన విషయమని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల, దృశ్య, రెండవ దఫాలో బంజారాలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం మీడియా అధ్యక్షులు రాజు నాయక్. సీతా నాయక్. ప్రభు నాయక్. కళ్యాణ్ నాయక్. ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు దేవయ్య నాయక్ . రాము నాయక్. రమేష్ నాయక్. శ్రీనివాస్ నాయక్. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లను నిషేధించండి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** ప్లాస్టిక్ సంచుల వాడకం వల్ల తీవ్ర అనారోగ్యానికి గురవడంతో పాటు క్యాన్సర్ కార్యకరోగాలు, వాతావరణ కాలుష్యం జరుగుతుందని బెజ్జంకి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆయన శనివారం పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతూ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని ఇప్పటినుండి పిల్లలకు అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ సంచుల బదులు బట్ట సంచులను వాడాలని ఆయన కోరినారు. అలాగే ప్లాస్టిక్ గ్లాసుల ను, ప్లాస్టిక్ ప్లేట్లను, వాడరాదని స్టీల్ గ్లాసులను, స్టీల్ ప్లేట్లను వాడాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్లను నిషేదించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ఆయన కోరారు. విద్యార్థుల గుణాత్మక విద్యకు మరియు పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రులు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారోజు శంకరాచారి, కే.ధనలక్ష్మి, ఐ.శ్రీవిద్య, అమ్మ కమిటీ చైర్మన్ ఎన్.వనిత, వివో వి.లత పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ సిరిసిల్ల:** సిరిసిల్ల పట్టణంలో గల తెలంగాణ భవన్ లో దళిత తొలి భారత మాజీ ప్రధానమంత్రి శ్రీ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగన్న , మాజీ జడ్పీ చైర్ పర్సన్ శ్రీ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధానిమంత్రి శ్రీ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** ప్రపంచ జూనోసిస్ (పశువుల నుండి మానవాళికి సంక్రమించే వ్యాధుల నివారణ) దినోత్సవం సందర్భంగా బెజ్జంకి మండల కేంద్రంలోని పశువైద్యశాలలో 34 పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాధి రాకుండా నివారణ టీకాలను ఇవ్వడం జరిగిందని పశువైద్యాధికారి డాక్టర్ ఎలుకంటి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. రెబిస్ వ్యాధి రాకుండా ఉండడానికి తమ పెంపుడు కుక్కలకు ప్రతి సంవత్సరం విధిగా టీకాలు వేయించాలని పలువురికి అవగాహన కల్పించడం జరిగింది. విధిగా ప్రజలందరూ టీకాలు ఇప్పించుకోవాలని ఆయన కోరినారు. రేబిస్ వ్యాధిని నివారణ టీకాలను ఇవ్వటం ద్వారానే తగ్గించుకోవచ్చని, దానికి చికిత్స లేదని ప్రజలందరికీ తెలిపారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తో పాటు సిబ్బంది రఘు, సత్యనారాయణ, సృజన్, ఖలీల్ పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్ కు తాజా మాజీ జెడ్పిటిసి కుమారుని ఎంపిక



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** కరీంనగర్ జిల్లాలోని రుక్మాపూర్ లో గల సైనిక్ స్కూల్ కు బెజ్జంకి తాజా మాజీ జెడ్పిటిసి కుమారుడు కనగండ్ల కవిత తిరుపతి ల కుమారుడు హర్షిత్ భార్గవ ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ తెలిపారు. గత ఫిబ్రవరిలో జరిగిన రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి , మే నెలలో నిర్వహించిన రన్నింగ్ మరియు ఫిజికల్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం జరిగిందని ఆమె తెలిపారు. ఆదర్శ పాఠశాల విద్యార్థి సైనిక్ స్కూల్ కు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



## బాబూ జగ్జీవన్ రాం జీవితం స్ఫూర్తిదాయకం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.శనివారం వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో బాబూ జగ్జీవన్ రాం వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## కారు ఢీకొట్టడంతో గేదెలు మృతి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి:** రాజీవ్ రహదారిపై బెజంకి మండలం తోటపల్లి గ్రామంలోని స్మశాన వాటికలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో రెండు గేదలను, కారు ఢీ కొట్టిన సంఘటనలో అవి అక్కడికక్కడే మృతి చెందినట్లు తోటపల్లి గ్రామస్తులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. తోటపల్లి గ్రామానికి చెందిన బొనగం శ్రీనివాస్ అనే రైతుకు చెందిన రెండు గేదెలు గుర్తు తెలియని కారు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఈ సంఘటనలో మరొక గేదె కూడా తీవ్ర గాయాలు పాలు అయింది. గేదెల మృతి విషయం తెలుసుకున్న రైతు శ్రీనివాస్ తనకు ఒక లక్షా 50 వేల రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందని బోరు బోరున విలపించాడు. ఇదిలా ఉండగా కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి సమీపానగల టోల్గేట్ లోని సీసీ కెమెరాలను పరిశీలించగా టీఎస్ 09 జీఈ 0962 నంబరు గల కారుగా గుర్తించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## ఓవర్సీస్ స్కాలర్షిప్ కు దరఖాస్తుల ఆహ్వానం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల మైనార్టీ విద్యార్థుల నుండి ఓవర్సీస్ స్కాలర్షిప్స్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ శాఖ అధికారి రాధబాయి ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ, డాక్టరేట్ కోర్సుల విద్యను అభ్యసిస్తూ ఉపకార వేతనం పొందడం కోసం ఈ ఏడాది జనవరి 2024 నుంచి 31 జులై 2024లో విదేశి విశ్వావిద్యాలయాలో ప్రవేశం పొందినవారు అర్హులన్నారు.ఆన్లైన్ లో జులై 8 నుంచి ఆగష్టు 8 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు

# అధికారం ఎక్కడ ఉంటే అక్కడికి భాను ప్రసాద్ రావు

- కడుపుకు అన్నం తింటున్నావా గడ్డి తింటున్నావా
- రాజకీయాలను సైతం వ్యాపారంగా చూసే ఘనత ఆయనది..
- బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** 'ఉద్యమకారులను కాదని నీకు బీఫారం ఇచ్చి ఎమ్మెల్సీగా గెలిపించిన ఘనత కేసిఆర్ది. నీ స్వార్ధ రాజకీయాల కోసం కెసిఆర్ కు ద్రోహం చేసిన ఘనత నీది. భాను ప్రసాద్ రావు నీకు ఓటేసి గెలిపించిన ఓటర్లకు బహిరంగ క్షమాపణ చెప్పి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయి' అని బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ డిమాండ్ చేశారు. లేనిచో హైదరాబాదులోని ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎక్కడ తిరగనివ్వకుండా అడుగడుగున అడ్డుకుంటామన్నారు. 'రాత్రికి రాత్రే పార్టీ కండువా మార్చుకున్న ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు కడుపుకు అన్నం తింటుండా ఇంకా ఏమైనా తింటుండా. అధికారం ఎక్కడ ఉంటే అక్కడికే వెళ్లే నీచ బుద్ధి ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావుది. కాంగ్రెస్ బిఆర్ఎస్ ప్రభుత్వాల హయంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉండి... ఎంపీటీసీ జడ్పిటిసి కౌన్సిలర్ కార్పొరేటర్ల సంక్షేమం కోసం ఆలోచించని దరిద్రుడు భానుప్రసాద్ రావు. ఉద్యమకారులైన నారదాసు లక్ష్మణరావు రవీందర్ సింగ్ లను కాదని... సీఎం కేసీఆర్ భాను ప్రసాద్ రావుకి టికెట్ ఇచ్చారు. ఉద్యమకారులను కాదని... దౌర్భాగ్యునికి టికెట్ ఇస్తే... బిఆర్ఎస్ శ్రేణులమంతా కలిసి గెలిపించుకున్నాం. గెలిచిన తర్వాత అభివృద్ధిని పట్టించుకోని నీచుడు భాను ప్రసాద్ రావు. రాజకీయాలను సైతం వ్యాపారంగా చేసే ఘనత భాను ప్రసాద్ రావు ది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత... అవకాశవాద రాజకీయాల కోసం బిఆర్ఎస్ లోకి వచ్చిన వారు... కేసిఆర్ ను నమ్మించి ద్రోహం చేసి పార్టీని వీడుతున్నారు. బిఆర్ఎస్ బీఫారం పై గెలిచి స్వార్ధ రాజకీయాల కోసం పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారు. ఇలాంటి ద్రోహులను చేర్చుకునే ముందు కాంగ్రెస్ నాయకులు ఆలోచించాలి. బిఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసి... ఫిరాయింపులకు పాల్పడ్డ ద్రోహులను అడుగడుగున అడ్డుకుందాం తరిమికొడదాం... మన పార్టీని కాపాడుకుందాం' అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి. నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ మైనార్టీ యూత్ అధ్యక్షులు నవాజ్, బిఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ అధ్యక్షులు షౌకత్, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాజిద్ బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆరే రవి గౌడ్ 55వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్ 29వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జల్లోజి శ్రీనివాస్ నాయకులు ఒడ్నాల రాజు సత్తినేని శ్రీనివాస్ నదీమ్ నాయకులు పాల్గొన్నారు.



## బెజ్జంకి ఎంపీటీసీలకు ఘన సన్మానం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** మండల కేంద్రం బెజంకిలోని ఎంపీటీసీలను , ఒకరు ఎంపీపీగా ఎన్నిక కాగా, ఇరువురుని , మండల కేంద్రం నకు చెందిన శివసేన యూత్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో, పదవీకాలం పూర్తి అయిన ఘనంగా సన్మానించడం జరిగింది. బెజ్జంకి మండల పరిషత్ అధ్యక్షురాలు లింగాల నిర్మాల లక్ష్మణ్, ఎంపీటీసీ -1 గుబిరె శారద మల్లేశం లకు శివసేన యూత్ క్లబ్ సభ్యులు శాలువాతో సత్కరించి సన్మానం చేసినారు. ఈ సందర్భంగా యువసేన యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రజల మనసులను చూరగోని ప్రజలకు అందుబాటులో ఉంటూ , మండల అభివృద్ధికి, గ్రామ అభివృద్ధికి కృషి చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివసేన యూత్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## ఆంధ్ర విద్యాసంస్థలను రద్దు చేయాలి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** తెలంగాణలో ఆంధ్ర విద్యాసంస్థలను రద్దు చేయాలని, శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలను ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్ లైన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్ర విద్యాసంస్థలు శ్రీ చైతన్య నారాయణ విచ్చలవిడిగా బ్రాంచ్లు పెట్టి లక్షలాది రూపాయలు ఫీజుల పేరుతోటి దోసుకుంటున్న మన తెలంగాణ ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వ్యాపారానికి వ్యతిరేకంగా ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరారు. విద్యార్థి తల్లిదండ్రులు, ప్రజలు, విద్యావంతులు ఐక్య పోరాటంలో భాగస్వామి కావాలని విజ్ఞప్తి చేశారు.

## ఆర్మ్స్ట్రాంగ్ మృతికి సంతాపంగా కొవ్వొత్తుల ర్యాలీ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** బహుజన సమాజ్ పార్టీ తమిళనాడు రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఆర్మ్స్ట్రాంగ్ మృతి బాధాకరమైనది తెలుపుతూ ఆయన మృతికి సంతాప సూచకంగా మండల కేంద్రం బెజ్జాంకిలో దళిత సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులను వెలిగించి నివాళులను అర్పించారు. శనివారం సాయంత్రం అంబేద్కర్ విగ్రహం ముందు ఆయన ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించడం జరిగింది. మన దేశంలో దళిత వ్యతిరేక ఉగ్రవాద మూకలపై ఉక్కుపాదం మోపాలని వారు కోరినారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున దళిత సంఘాల నాయకులు యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

